ప్రజాశక్తి
బుధవారం 30 ఏప్రిల్ 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

డిఎస్‌సి అభ్యర్థులకు మెగా సమస్యలు



- వివాహిత ధ్రువీకరణ పత్రాలకు పేచి
- తల్లిదండ్రుల పేర్లతోనే తీసుకోవాలన్న నిబంధన
- అర్హత మార్కులతో పలువురు అభ్యర్థుల డీలా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ వచ్చినా దరఖాస్తుదారులకు ప్రభుత్వం పలు ఆంక్షలు పెట్టడంపై నిరుద్యోగ అభ్యర్థులు నిరాశకు గురవుతున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 1143 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దాదాపు 60 వేల మంది వరకు దరఖాస్తు చేసే అవకాశం ఉన్నా ప్రభుత్వం విధించిన ఆంక్షల వల్ల ఈ సంఖ్య భారీగా తగ్గవచ్చునని తెలుస్తోంది. జూన్ 6 నుంచి జులై 6వ వరకు డిఎస్‌సి పరీక్షలు నిర్వహించనున్నారు. మహిళా అభ్యర్థుల్లో వివాహితలకు అన్ని ధ్రువీకరణ పత్రాలు తల్లిదండ్రులకు సంబంధించినవే ఉండాలనే నిబంధనలతో మళ్లీ కొత్త ధ్రువీకరణ పత్రాల కోసం వారంతా సచివాలయాలు, తహశీల్దార్ కార్యాలయాలు, వారు చదువుకున్న విద్యా సంస్థల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. భర్త పేరుతో నమోదైన ధ్రువీకరణ పత్రాల స్థానంలో తల్లిదండ్రుల వద్ద ఉన్నప్పుడు తీసుకున్న కుల, ఆదాయ, ఈడబ్ల్యూఎస్ వంటి ధ్రువీకరణ పత్రాలు అవసరం చెప్పడంతో వివాహిత అభ్యర్థులకు మరిన్ని కష్టాలు పెరిగాయి.

స్కూలు అసిస్టెంట్ పోస్టులకు డిగ్రీ అర్హత ఉన్నా కనీస మార్కులు వల్ల ఎస్‌సి, ఎస్‌టి, బిసి, వికలాంగ అభ్యర్థులకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. కనీస మార్కులు 45 శాతం ఉండాలనే నిబంధనలతో పలువురు విద్యార్థులు దరఖాస్తు చేసే అర్హతను కోల్పోతున్నారు. గతేడాది నిర్వహించిన టెట్‌లో వీరికి 40 శాతం మార్కులతో పరీక్షలు రాసి అర్హత రాసిన వారికి నిరాశ మిగిల్చారు. బిఈడిలో ప్రవేశం కోసం వీరికి 40 శాతం మార్కులనే అర్హత ప్రమాణికంగా తీసుకుంటున్నారు. ఓసి కేటగిరికి 50 శాతం మార్కుల ప్రాతిపదికన దరఖాస్తులు చేయాల్సి రావడంతో పలువురు నిరుత్సాహానికి గురయ్యారు. స్కూలు అసిస్టెంట్ ఆంగ్లం, తెలుగు ఇతర భాషా సబ్జెక్టుల వారికి డిగ్రీ లేదా పిజి విద్యార్హతగా నిర్ణయించారు. ఆయా అర్హతలకు సంబంధించి జనరల్ కేటగిరిలో 50 శాతం, ఎస్.సి. ఎస్‌టి,బిసి, వికలాంగులకు 45 శాతం నిబంధన ఈ ఏడాది కొత్తగా తీసుకువచ్చారని పలువురు అభ్యర్థులు వాపోతున్నారు. అభ్యర్థుల వారి విద్యార్హతల ప్రకారం దరఖాస్తు పూర్తి చేయడానికి డిగ్రీలో 50 శాతం, పిజిలో 45 శాతం తప్పని సరిగాఉంటేనే సాఫ్టువేర్ తీసుకుంటుందని పలువురు అభ్యర్థులు తెలిపారు. డిగ్రీతో పాటు పిజి చేసిన వారికి తప్పనిసరిగా 45 శాతం ఉండాలని చెప్పడంతో పలువురు అభ్యర్థులు దరఖాస్తు చేయలేకపోతున్నారు. మరోవైపు డిఎస్‌సి పరీక్షల సమయంలోనే ఎపిపిఎస్‌సి పరీక్షలు కూడా జరుగుతుండటంతో పలువురు అభ్యర్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అందువల్ల డిఎస్‌సి పరీక్షలు నెల పాటు వాయిదా వేయాలన్న డిమాండ్‌వస్తోంది. దరఖాస్తుదారుల సంఖ్యను కుదించడానికి ప్రభుత్వం కొన్ని ఆంక్షలు విధించినట్టు నిరుద్యోగులు వాపోతున్నారు.



సభా వేదిక వద్ద ప్రధాని పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

ప్రధాని పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

- పరిశీలించిన మంత్రులు నారాయణ, అనిత
- 64 సిసి కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూమ్
- 6 వేల మంది పోలీసులతో భద్రత

ప్రజాశక్తి - తుళ్లూరు

ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ మంగళవారం పరిశీలించారు. ఏర్పాట్లను బుధవారం నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాజధాని పనుల పున్ణ ప్రారంభానికి ప్రధాని మోడీ శుక్రవారం రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి.. సభా వేదిక, పార్కింగ్ ప్రాంతాలు, వేదిక వద్దకు చేరుకునే మార్గాలను గురించి అధికారులతో చర్చించారు. వర్షం వస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, గందరగోళానికి తావులేకుండా చూడాలని సూచించారు. మే 2న సాయంత్రం 3.25 గంటలకు

2లో

2న ట్రాఫిక్ మళ్లింపు

2 లో



విలేకర్లతో మాట్లాడుతున్న కిరణ్

ఎస్ఆర్ఎం వర్సిటీ విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ చేయాలి

ఎస్ఎఫ్ఐ, సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర రాజధాని అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో బీటెక్ రెండో సంవత్సరం విద్యార్థి సుభాష్ మృతిపై సమగ్ర విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ విద్యార్థి మృతిపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. విద్యకు నిలయంగా ఉండాల్సిన యూనివర్సిటీల్లో వరుస ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. అనేక యూనివర్సిటీల్లో ఆత్మహత్యలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవట్లేదని విమర్శించారు. విద్యార్థి మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, వివిధ యూనివర్సిల్లో ఆత్మహత్యలపైనా ప్రత్యేక కమిటీ

2లో



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు

కష్టపడే తత్వాన్ని గుర్తించి సహకరించాం

- వచ్చే విద్యాసంవత్సరంలో ప్రారంభంలోనే స్టడీ మెటీరియల్
- పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు
- పదో తరగతిలో అత్యంత ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన
- నగదు ప్రోత్సాహకాలు అందజేత

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలోని పిల్లలో కష్టపడే తత్వాన్ని గుర్తించామని, తద్వారా వారికి మంచి సహకారం అందించడంతో మంచి ఫలితాలు సాధించామని కలెక్టర్ పి.అరుణ్‌బాబు చెప్పారు. 2024-25 విద్యా సంవత్సరంలో 580 పైగా మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 92 మంది విద్యార్థుల అభినందన సభ విద్యాశాఖ ఆధ్వర్యంలో నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాలులో మంగళవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి ఉత్తీర్ణత శాతం 95 శాతం కాగా బొల్లాపల్లి,

2లో



డైమండ్ జూబ్లీ పైలాన్ వద్ద మంత్రి అచ్చెన్నాయుడు

డ్రోన్లలో రోల్ మోడల్ ఎన్‌జి రంగా వర్సిటీ

- వ్యవసాయ విశ్వవిద్యాలయం డైమండ్ జూబ్లీ ఉత్సవాల్లో మంత్రి అచ్చెన్నాయుడు
- చీడపీడలకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని శాస్త్రవేత్తలకు పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు రూపొందించిన డ్రోన్ల ద్వారా రైతులకు మేలు జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు అన్నారు. ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 60వ డైమండ్ జూబ్లీ ఉత్సవాలు లాంలో మంగళవారం ప్రారంభమవగా హాజరైన మంత్రి

2లో

ఎస్ఆర్ఎం వర్సిటీ విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆత్మహత్యలపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించాలన్నారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్.కె.సమీర్, నగర కార్యదర్శి ఎ.యశ్వంత్ పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థి మృతిపై సమగ్ర దర్యాప్తు జరపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి ఒక ప్రకటనలో కోరారు. వర్సిటీ యాజమాన్యం వేధింపులే మృతికి కారణం అని విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారన్నారు. రాజధాని ప్రాంతంలోని విద్యా సంస్థల్లో వరుస మరణాలపై సమగ్ర విచారణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో విట్, అమృత యూనివర్సిటీలో ఇలాంటి ఘటనలు జరిగాయని, ప్రభుత్వం సరైన నివారణ చర్యలు తీసుకోలేదని, అందువల్లే మరణాలు పునరావృతం అవుతున్నాయని విమర్శించారు. లక్షల రూపాయాలు ఫీజులు కట్టి చదువుతున్న విద్యార్థుల పట్ల యాజమాన్యాలు తగిన బాధ్యత తీసుకోవట్లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల మరణాలపై ఒక కమిటీ ఏర్పాటు చేసి, సమగ్ర విచారణ జరపాలని, విద్యార్థులకు రక్షణ కల్పించాలని కోరారు.

కష్టపడే తత్వాన్ని గుర్తించి సహకరించాం

(మొదటి పేజీ తరువాయి)

మాచవరం, వెల్దుర్తి మండలాలు వెనుకంజలో ఉన్నాయన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో ప్రారంభంలోనే స్టడీ మెటీరియల్ అందజేస్తామన్నారు. 18వ స్థానం నుండి 11వ స్థానానికి రావడం వెనుక అధ్యాపకుల కృషి ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తు అంతా ఆడపిల్లలదేనని చెప్పారు. ప్రభుత్వ చీఫ్‌విప్ జీవి ఆంజనేయులు మాట్లాడుతూ పల్నాడు జిల్లా విద్యార్థినికి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ రావడం అభిననీయమన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు ఆటలు, సామాజిక విలువలు తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన మొదటి 3 స్థానాల్లో నిలచిన వారికి శివశక్తి ఫౌండేషన్ తరపున నగదు బహుమతి అందజేశారు. ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు రూ.25 వేలు, తృతీయ స్థానం సాధించిన విద్యార్థికి రూ.15 చొప్పున అందించారు. గ్రూప్-1, సివిల్స్‌కు సమాయత్తం అవుతున్న పేద విద్యార్థులకు, జిల్లాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు ప్రోత్సాహకాలు అంద జేస్తామన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లా డుతూ విద్య ఎవరు దోచుకునే వస్తువు కాదన్నారు. 580 మార్కులు వచ్చిన విద్యార్థులకు తమ విద్యా సంస్థలో ఉచిత విద్యను అందిస్తామన్నారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. మొదటి స్థానం సాధించిన పావని చంద్రిక, ద్వితీయ స్థాన సాధించిన షేక్ సమీరాలకు చెరో రూ.లక్ష, తృతీయ స్థానం సాధించిన ప్రత్తిపాటి ఆమూల్యకు రూ.50 వేల నగదు అందజేశారు. త్వరలో 85 శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రతి స్కూల్ అధ్యాపకులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. అనంతరం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడారు. డిఇఒ ఎల్.చంద్రకళ, ఎఇఒలు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

పేద విద్యార్థినుల చదువుకు బాసట

ప్రజాశక్తి - పెదకూరపాడు : ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించటం అభినందనీయమని టిడిపి మండల అధ్యక్షులు ఎ.రమేష్, మాజీ ఎంపీపీ జి.బాబురావు అన్నారు. 75 తాళ్లూరుకు చెందిన చిలువూరి లింగయ్య అనారోగ్యంతో మంచానికే పరిమితమై చదువులో ఉన్నతంగా రాణిస్తున్న తన ఇద్దరు కుమార్తెలు పరమేశ్వరి, శ్రీలక్ష్మిని ఉన్నత చదువులను చదివించేందుకు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించి వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ శాశ్వత ధర్మకర్త, వైజాగ్ మహిత రియల్ ఎస్టేట్ నిర్వాహకులు పొట్టి నాగమల్లేశ్వరరావు సదరు విద్యార్థులను చదివించేందుకు ముందుకు వచ్చారు. విద్యార్థినులకు రూ.25 వేలను సమకూర్చారు. దీంతోపాటు రమేష్ రూ.10 వేలు, పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అంద్ర ప్రసాద్ రూ.10 వేలు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మక్కెన సాగర్ రూ.5 వేలు చొప్పున మొత్తం రూ.50 వేలను అందించారు.

ప్రధాని పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు





భద్రతపై ఎస్పీతో చర్చిస్తున్న మంత్రి అనిత

(మొదటి పేజీ తరువాయి)

అమరావతికి ప్రధాని వస్తారని, పర్యటనకు సంబంధించి 90 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. రూ.43 వేల కోట్ల పనులను ప్రధాని ప్రారంభిస్తారన్నారు. రాజధాని పనులను మూడేళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు. రైతులతో సిఎం చంద్రబాబు సోమవారం రెండు గంటలపాటు మాట్లాడారని, 29 గ్రామాల రైతులను ప్రధాని సభకు ఆహ్వానించారని చెప్పారు. అమరావతిపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని రైతులు అడిగారని, చట్టబద్ధత అంశాన్ని పరిశీలించాలని సిఎం అధికారులకు సూచించారని మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా కమిషనర్ వీర పాండ్యన్, కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎస్పి సతీష్ కుమార్, జెసి భార్గవ్ తేజ పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా ప్రధాని పర్యటన ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం రాష్ట్ర హోం మంత్రి వి.అనిత పరిశీలించారు. బందోబస్తు వివరాలపై మంత్రికి ఎస్పీ, వివరించారు. 64 సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. మంత్రి మాట్లాడుతూ ఆరువేల మంది పోలీసులతో పటిష్ట స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, కేంద్ర రక్షణ బృందాలు ఇప్పటికే వచ్చాయని చెప్పారు.

ప్రధాని పర్యటన తేదీ సమీపిస్తుండడంతో ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. సచివాలయం ఎదురు ఉన్న హెలీప్యాడ్ దగ్గర నుంచి సభా వేదిక వరకు 1.1 కిలోమీటర్ల మేర ప్రధాని రోడ్ షో నిర్వహిస్తారు. దీంతో ప్రధాని కూర్చునే ప్రధాన వేదిక వరకు రాత్రికి రాత్రే తారురోడ్డు వేశారు. మొత్తం మూడు వేదికలను నిర్మించారు. సభకు రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 5 లక్షల మంది తరలివస్తారని అంచనా వేస్తున్నారు. సభా వేదిక వద్దకు వచ్చేందుకు 11 చోట్ల పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. వేసవి దృష్ట్యా తాగునీరు, వైద్య సేవలకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. బుధవారం నాటికి ఏర్పాట్లు పూర్తి చేసేలా పనులను వేగవంతం చేశారు. మరోవైపు ప్రధానికి వినూత్నంగా స్వాగతం పలికేందుకు అమరావతి అభివృద్ధి సంస్థ (ఎడిసి) అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాజధాని పరిసరాలను, రహదారులు, హెలీప్యాడ్, వేదిక వద్దకు వెళ్లే మార్గాలను ఉద్యానశాఖ ఆకర్షణీయమైన మొక్కలు, పువ్వులతో శోభాయమానంగా తీర్చిదిద్దుతోంది.

2న ట్రాఫిక్ మళ్లింపు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

అమరావతిలో ప్రధాని పర్యటన నేపథ్యంలో 2వ తేదీన ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పలు మార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని డిజిపి కార్యాలయం పేర్కొంది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన జారీ చేసింది.

చెన్నై వైపు నుండి విశాఖపట్నం వయా విజయవాడ మీదుగా మరియు ఇబ్రహీంపట్నం, నందిగామ, వైపుకు వెళ్లే భారీ గూడ్స్ వాహనాలు ఒంగోలు జిల్లా త్రోవగుంట వద్ద నుండి చీరాల- బాపట్ల - రేపల్లె - అవనిగడ్డ- పామర్రు గుడివాడ హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నం, ఇబ్రహీంపట్నం వైపుకు మళ్లిస్తారు. విశాఖపట్నం నుండి చెన్నై వైపు వాహనాలు వెళ్లాలి.

చిలకలూరిపేట వైపు నుండి విశాఖపట్నం వెళ్లే వాహనాలను చిలకలూరిపేట నుండి జాతీయ రహదారి-16 మీదుగా పెదనందిపాడు, కాకుమాను, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, పెనుమూడి బ్రిడ్జ మీదుగా అవనిగడ్డ, పామర్రు గుడివాడ-హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైపు మళ్లిస్తారు.

చెన్నై నుండి విశాఖపట్నం వెళ్లే వాహనాలను బోయపాలెం క్రాస్ వద్ద నుండి ఉన్నవ గ్రామం, ఏ.బి.పాలెం, వల్లూరు, పాండ్రపాడు, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, పెనుమూడి బ్రిడ్జ మీదుగా అవనిగడ్డ, పామర్రు -గుడివాడ-హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైపు మళ్లిస్తారు.

గుంటూరు నుండి విశాఖపట్నం వైపు వెళ్ళే వాహనాలును బుడంపాడు క్రాస్ మీదుగా తెనాలి - వేమూరు- కొల్లూరు - వెల్లటూరు జంక్షన్ - పెనుముడి బ్రిడ్జ మీదుగా అవనిగడ్డ, పామర్రు - గుడివాడ - హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైపు వెళ్లాల్సి ఉంటుంది.

గన్నవరం వైపు నుండి హైదరాబాద్‌కు వయా ఆగిరిపల్లి - శోభనాపురం గణపవరం వెళ్ళవలెను. మైలవరం జి. కొండూరు ఇబ్రహీంపట్నం మీదుగా వెళ్లాలి.

విశాఖపట్నం నుండి హైదరాబాద్ వైపు: హనుమాన్ జంక్షన్ నుంచి నూజివీడు - మైలవరం జి. కొండూరు - ఇబ్రహీంపట్నం వైపు భారీ గూడ్స్ వాహనాలు వెళ్లాలి. హైదరాబాద్ నుండి విశాఖపట్నం వైపు ఇదే మార్గం గుండా వెళ్లాలి.

మల్టీ-యాక్సిల్ గూడ్స్ వాహనాలకు ప్రత్యేక సూచనలు :

చెన్నై నుండి విశాఖపట్నం: ఈ వాహనాలు చిలకలూరిపేట, ఒంగోలు మరియు నెల్లూరు వద్ద జాతీయ రహదారి దగ్గర మళ్లింపు లేకుండా నిలిపేస్తారు.

విశాఖపట్నం నుండి చెన్నై: ఈ వాహనాలు హనుమాన్ జంక్షన్ మరియు పొట్టిపాడు టోల్ గేట్ వద్ద జాతీయ రహదారి దగ్గర ఆపివేస్తారు.

ఆగిన అన్ని మల్టీ-యాక్సిల్ వాహనాలు రెండో తేదీ రాత్రి 9 గంటల తర్వాత ముందుకు సాగడానికి అనుమతిస్తారు.



ప్రధాని మోడీ సభ కోసం కూటమి నేతల సమావేశం

ప్రజాశక్తి - తాడేపల్లి

అమరావతిలో శుక్రవారం రూ.లక్ష కోట్ల పనుల ప్రారంభానికి విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనను చరిత్రలో నిలిచిపోయేలా మంగళగిరి నియోజకవర్గ ప్రజలు విజయవంతం చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం తాడేపల్లి పట్టణంలోని గౌడ కళ్యాణ మండపంలోఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ అధ్యక్షతన కూటమి పార్టీ నేతలతో సమావేశం నిర్వహించగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ లోని అన్ని గ్రామాలు, వార్డులు నుంచి ప్రజలు అధిక సంఖ్యలో మోడీ సభకు హాజరవ్వాలన్నారు. కూటమి నాయకులు వార్డులు, గ్రామాలు వారీగా సమావేశాలు నిర్వహించి రాష్ట్రానికి ప్రధాని ప్రకటించిన వివరాలను గురించి అందరికి తెలియజేయాలని అన్నారు. సభకు వచ్చే వారందరికీ వాహనాలు, భోజనాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి దారాదాసు, మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, మండల రైతు అధ్యక్షులు దాసరి కృష్ణ, శంకరశెట్టి పిచ్చయ్య, తాడేపల్లి పట్టణ జనసేన అధ్యక్షులు అంబటి తిరుపతిరావు, బీజేపీ పట్టణ ఆధ్యక్షులు ఈశ్వరనాయుడు, తాడేపల్లి జనసేన అధ్యక్షులు సామర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

డ్రోన్లలో రోల్ మోడల్ ఎన్‌జి రంగా వర్సిటీ

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయ ప్రదర్శనను ప్రారంభించారు. వర్సిటీ సావనీర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఆచరణతో కూడిన విద్యను అందిచేది వ్యవసాయ విశ్వవిద్యాలయం మాత్రమేనని, పొలాల్లోనే వారికి బోధిస్తారని చెప్పారు. యాంత్రికరణ డ్రోన్స్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయం దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. రైతులకు తగిన సలహాలు, సూచనలు అందించడంతో శాస్త్రవేత్తలు మరింత కృషి చేయాలన్నారు. పెరుగుతున్న చీడ పీడల నివారణకు శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా పరిశోధనలు ఉండాలన్నారు. రాష్ట్రానికి అమరావతి ఒక జీవం లాంటిందని, అమరావతి పునర్ నిర్మాణ పనులు ప్రారంభం కోసం వచ్చే శుక్రవారం ప్రధాని మోడీ రాజధానికి వస్తున్నారని, ఈ సభకు ఐదు లక్షల మంది వస్తారని చెప్పారు. అమరావతిలో రైతులు ఇచ్చిన భూముల్లో నిర్మాణాలు జరుగుతున్నాయని, ఇందులో ప్రభుత్వ పెట్టుబడి కంటే రైతుల త్యాగం అధికమని అన్నారు. శంకుస్థాపనకు ప్రధాని మోడీ వస్తే రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. సభలో ఎమ్మెల్సీ అలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యేలు ఏలూరు సాంబశివరావు, బి.రామాంజనేయులు, వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి బి.రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు, వైస్ ఛాన్సలర్ శారద జయలక్ష్మి, కేంద్ర వ్యవసాయ ధరల నిర్ణాయక సంస్థ నుంచి డాక్టర్ విజయపాల్ శర్మ, రైతు సాధికారిక సంస్థ వైస్ ఛైర్మన్ విజయకుమార్, అగ్రి మిషన్ వైస్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్, వివిధ వర్సిటీల వీసీలు పాల్గొన్నారు.



దుగ్గిరాలలో సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి

రాజధాని లేని రాష్ట్రం మనదొక్కటే ..

మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - దుగ్గిరాల

దేశంలో మన రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా జగన్ మార్చాడని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. స్థానిక జంపాల వారి కాంప్లెక్స్ ల మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్వర్గీయ ఎన్టి రామారావు తెలుగుజాతిని అంతర్జాతీయ స్థాయిలో గర్వించే విధంగా ఖ్యాతి పెంచార ని జగన్ ఆ ఖ్యాతిని గంగపాలు చేశారన్నారు. మూడు రాజధానుల పేరిట రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రం గా మార్చాడని ఎద్దేవా చేశారు. తిరిగి చంద్రబాబు హయాంలో రాష్ట్రం రాజధానిని నిర్మించుకోబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మే రెండో తేదీన ప్రధాని రాక సందర్భంగా జన సమీకరణలో భాగంగా మండల స్థాయి కూటమి నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండలం నుండి 7200 మంది ప్రధాని కార్యక్రమానికి హాజరు కావాలని గ్రామాల వారిగా కేటాయించారు. ప్రధాని కార్యక్రమానికి వచ్చే వారందరికి మంచినీరు మజ్జిగ ఏర్పాటు చేయాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు గూడూరు వెంకటరావు కేశంనేని శ్రీ అనిత షేక్ జబీన్ గద్దె శ్రీనివాస్ వెనిగళ్ళ కష్ణ ప్రసాద్ పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ జనసేన నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు సాయి చైతన్య పాల్గొన్నారు.



వ్యవసాయ పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : మంగళగిరి మండలం చినకాకాని, పెదవడ్లపూడి గ్రామాలలో ఎస్ ఎం ఎ ఎం వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతులకు వ్యవసాయ పనిముట్లు 50శాతం రాయితీపై అందజేయటం జరిగింది. మంగళవారం ముంగళగిరి మండలంలో చిన్న కాకాని, పెద్దవడ్లపూడి గ్రామాలలో వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రూ .7లక్షల సబ్సిడీ వర్తించే పరికరములను అందజేసారు. వేసవి కాలంలో అపరాల సాగుకు 50శాతం రాయితీలో విత్తనాలు, పచ్చిరొట్ట పైర్ల విత్తనాలు అందిస్తామని తెలియజేసారు . ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారిణి శైలజారాణి ఆధ్యక్షత వహించారు. ముఖ్య అతిధి గా మంగళగిరి మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ , రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ తోట పార్ధ సారధి హాజరయ్యారు. గ్రామ పార్టీ ఆధ్యక్షులు యేళ్ళ శివరామయ్య', మాదల రమేష్ బాబు,అన్నె-చంద్రశేఖర్, పత్రా శ్రీనివాసరావు, బోయపాటి రమేష్,గ్రామ వ్యవసాయ,ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

గడ్డి ట్రాక్టర్‌ను ఢీకొట్టిన మరో వాహనం

ప్రజాశక్తి - దుగ్గిరాల : తెనాలి వైపు నుండి మండలంలోని మంచికలపూడి గ్రామానికి వస్తున్న గడ్డి ట్రాక్టర్ను వెనుక నుండి అతివేగంగా వచ్చిన టాటా ఏసీ వాహనం ఢీకొట్టింది. దీనితో ట్రాక్టర్ ట్రక్కు ఇంజన్ నుండి విడిపోయి రోడ్డుకు ఒక ప్రక్క పడిపోయినది ప్రమాదానికి



కారణమైన టాటా ఏసీ వాహనం రెండోవైపు కాలువ గట్టుపై పడిపోయినది ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. స్థానిక పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను నియంత్రించారు.

బాధితురాలికి రూ.15వేలు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి కొత్తపాలెంకు చెందిన షేక్ నన్నిబి ఇల్లు ఈ నెల 25వ తేదీన వంట చేస్తుండగా ప్రమాదవశాత్తూ మంటలు వ్యాపించి దగ్ధమైంది. ఈ ఘటనలో ఇంటిలోని వస్తువులన్నీ కాలి బూడిదై బాధితురాలు కట్టు బట్టలతో ప్రాణాలను దక్కించుకుంది. స్థానిక నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న మంత్రి నారా లోకేష్ మంగళవారం స్థానిక నాయకులను బాధితురాలు నన్నిబీ వద్దకు పంపించి రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందజేయించారు. అలాగే ప్రభుత్వం నుంచి నిత్యావసర వస్తువులను అందజే యించారు. ఈ సందర్భంగా మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ బాధితురాలికి కూటమి ప్రభుత్వం తరపున న్యాయం చేస్తామని, కొత్త ఇల్లు మంజూరుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, జనసేన పార్టీ అధ్యక్షులు నడపన దుర్గారావు, సీనియర్ నాయకులు మాదాల రమేష్ బాబు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, యామినేని సుధాకర్, షేక్ అమీర్ బెగ్, షేక్ ఖాసీం, షేక్ షామిరుల్లా, దుర్గారావు పాల్గొన్నారు.



రైల్వే గడ్డర్‌ను ఢీకొట్టిన లారీ

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని ముత్యాలు నగర్ (ఎన్టీఆర్ కట్ట) సమీపంలో ఉన్న బకింగ్ హామ్ కాలువ సమీపం లో రైల్వే అండర్ బ్రిడ్జి వద్దగల రైల్వే గడ్డర్ను బారి టిప్పర్ మంగళవారం ఢీకొంది. డ్రైవర్ మద్యం మత్తులో ఉండి వాహనం నడపడమే కారణంగా కనబడుతుంది. ఈ వాహనం వారి రెండు రోజుల క్రితం రాజధాని నుండి అక్రమంగా మట్టి తరలించ దానికి ఉపయోగించిన వాహనమని స్థానికులు తెలుపుతున్నారు. తాడేపల్లికి చెందిన రౌడీషీటర్‌కు చెందిన వాహనంగా భావిస్తున్నారు. చిల్లర దొంగతనాల నుండి రాజధానిలో మట్టి అమ్ముకొని కొద్దికాలంలోనే పెద్ద ఎత్తున సంపాదన మూట గట్టుకున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రమాదానికి గురైన లారీ ప్రస్తుతం రైల్వే పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. పోలీస్ అధికారులకు, అధికార పార్టీ నాయకులకు నెల మామూలు ఇస్తున్నానని బహిరంగ చెప్పుకొని తిరుగుతున్న రౌడీ షీటర్ తీరుపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గుర్తు తెలియని వ్యక్తిని దారుణంగా హతమార్చి రూ 380 నగదును దోపిడీ చేసినట్లు నేరం రుజువు కావడంతో నిందితుడు పట్టణానికి చెందిన తన్నీరు అంకమ్మరావు అలియాస్ ముళ్లపందికి జీవిత ఖైదు రూ 15 వేలు జరిమానా విధిస్తూ స్థానిక 13వ అదనపు జిల్లా సెషన్స్ అధికారి నేతి సత్యశ్రీ మంగళవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 2 ఏళ్ల క్రితం నరసరావుపేట పట్టణం గాంధీ పార్క్ ఎదుట గల కాసు బ్రహ్మానంద రెడ్డి మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద నిద్రిస్తున్న 55 ఏళ్ల గుర్తు తెలియని వ్యక్తిని నిందితుడు ఇటుక రాయితో మోది దారుణంగా హతమార్చాడు. ఘటనపై స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన 1వ పట్టణ పోలీసులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు సిసి కెమెరాల ద్వారా నిందితుడిని గుర్తించి అరెస్టు చేసిన పోలీసులు ప్రాథమిక దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువడంతో జీవిత ఖైదు విధించారు. కాగా నిందితుడు అంకమ్మరావు పలు హత్య కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు.

ఇంటి మీదకు ఒరిగిపోయిన కంకరు లారీ

ప్రజాశక్తి- తాడేపల్లి



కంకరలోడుతో వెళు న్న భారీ వాహనం(లారీ) అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఇంటి మీద కు దూసుకుపోయింది. ప్రాణ నష్టం ఏమి జరగక పోవడంతో స్థానికులు ఊపిరి పీల్చు కున్నారు. ఉండవల్లి సెంటర్ వైపునుండి రాజధాని అమరావతి వైపు కంకర్లోడుతో వెళుతున్న భారీ వాహనం ఉండవల్లి పంచాయతీ కార్యాలయం సమీపంలో మలుపు వద్ద అతివేగంతో అదుపుతప్పి ఇంటి మీదకు దూసుకుపోయింది. డ్రైవర్ లారీని అతివేగంగా పోనీటమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. రాజధాని వెళ్ళటానికి ప్రధాని రహదారి ఇదే కావడంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివాసం కూడా ఈ ఘటన జరిగిన ప్రాంతానికి దగ్గరలోనే ఉంది. నిత్యం నీ మార్గంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. 400 గజాల దూరం ఇక్కడ రోడ్డు విస్తరణ జరగలేదు. గతంలో ఇదే ప్రాంతంలో లారీకి కల్వర్టుకి మధ్య ఇరుక్కొని ఓ సైకిలిస్టు ప్రాణాలు కోల్పోయాడు. సంబంధిత అధికారులు రోడ్డు విస్తరణ పనులు చేపట్టి ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అతివేగమే ప్రమాదానికి గల కారణమని స్థానికులు వాపోతున్నారు. రాజధానికి ప్రధాన రహదారి కావడం తో ట్రాఫిక్ సమస్య అధికం అయింది అని స్థానికులు అంటున్నారు. రోడ్డు విస్తరణ చేస్తే కానీ ఈ సమస్య తీరాడు అని అంటున్న స్థానికులు ప్రమాద విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకున్న టీడీపీ యువ నాయకుడు గాదె వినయ్ అధికారులతో మాట్లాడి సహాయక చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆరుగురు జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మండల పరిధిలోని వేలూరు , జాలాది గ్రామం వైపు వెళ్ళే పొలాల్లో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి "కోత ముక్క" పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు రూరల్ ఎస్.ఐ జి. అనిల్ కుమార్ స్టేషన్ సిబ్బంది మరియు యడ్లపాడు ఎస్.ఐ టి.శివ రామకృష్ణలు అక్కడకు వెళ్ళి ఆరుగురు వ్య క్తులును మంగళ వారం అదుపులోకితీసుకున్నామని చిలకలూరిపేట రూరల్ ఎస్.ఐ అనిల్ కుమార్ తెలిపారు. వారి వద్ద నుండి రూ. 36,300 నగదు, నాలుగు మోటార్ సైకిల్స్ మరియు 52 పేక ముక్కలను స్వాదీన పరుచుకున్నా అన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రైల్వే ఉద్యోగి ఆత్మహత్య

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

అనారోగ్య కారణంగా రైల్వే ఉద్యోగి గొంతు కోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సత్తెనపల్లి రైల్వే క్వార్టర్స్ లో రెల్వే ఉద్యోగి షేక్ మస్తాన్ వలీ (60) ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం తెల్లవారుజామున గొంతు,మణికట్టు కోసుకొని ఆత్మహత్యకు పాల్పడిన మస్తాన్ వలీని కుటుంబ సభ్యులు గమనించి సతైనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. అనారోగ్య సమస్యలతోనే ఆత్మహత్యకు చేసుకున్నాడని మతుని భార్య కరిమూన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఆగస్టు 31వ తేదీన రైల్వే డిపార్ట్మెంట్ ఉద్యోగం నుండి రిటైర్మెంట్ కాబోతున్నట్లు రైల్వే అధికారుల వెల్లడించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్ ను రప్పించి వేలిముద్రలను సేకరించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళపై దాడి

ఇద్దరిపై కేసు నమోదు

ప్రజాశక్తి - యడ్లపాడు

మహిళపై దాడి చేసిన ఇద్దరు వ్యక్తులపై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యడ్లపాడు మండలం ఉప్పరపాలెం గ్రామానికి చెందిన దేరంగుల మల్లేశ్వరి అనే మహిళ ఈనెల 23వ తేదీన తన ఇంటి బయట డ్రమ్ములో నీటిని నిల్వ చేసుకుంది. అయితే ఆమె బంధువులైన పల్లపు కోటేశ్వరరావు, సుజాత దంపతులు ఆమె అనుమతి లేకుండా అందులోని నీటిని వినియోగించుకున్నారు. ఇదేమని ప్రశ్నించిన మల్లేశ్వరిని అసభ్య పదజాలంతో దూషించి, దాడి చేసి గాయపరిచారు. ఈ సంఘటనకు సంబంధించి బాధితురాలు మల్లేశ్వరి ఫిర్యాదు మేరకు ఎస్ఐ టి శివరామకృష్ణ దాడి చేసిన దంపతులపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సిరిగిరిపాడు ఎస్సీ కాలనీలో ఘర్షణ

ప్రజాశక్తి -వెల్దుర్తి

వెల్దుర్తి మండలం సిరిగిరిపాడు గ్రామ ఎస్సీ కాలనీలో వైసిపి టిడిపి ఇరువర్గాలు ఘర్షణపడి రాళ్లు విసురుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఈ సంఘటన తెలుసుకున్న వెల్దుర్తి ఎస్ఐ సమందరవలి తన సిబ్బందితో సిరిగిరిపాడు గ్రామం చేరి ఇరువర్గాలను చెదరగొట్టారు. పోలీసులు ఎటువంటి కేసు నమోదు చేయలేదు.

యువతి అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి - యడ్లపాడు

యడ్లపాడు మండలం మద్రిపాలెం గ్రామానికి చెందిన యువతి కనిపించలేదు. దీంతో బంధువులు, స్నేహితులను కలిసి ఆచూకీ కోసం గాలించారు. 18 ఏళ్ల కుమార్తె ఆచూకీ ఎక్కడా లభించక పోవడంతో యువతి తండ్రి పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ టి శివరామకృష్ణ తెలిపారు.



రైల్వే స్టేషన్ ప్రాంగణంలో చలివేంద్రం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి రైల్వే స్టేషన్ ప్రాంగణంలో చలివేంద్రాన్ని హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా స్టేషన్ సూపరిండెంట్ వెంకటరెడ్డి, ఆర్కే పిల్లల హాస్పిటల్స్ అధినేత డాక్టర్ రామకృష్ణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఆరెపల్లి ఏడుకొండలు, ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తెచ్చేందుకు కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మాచర్ల

ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. 10వ తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో విద్యాశాఖ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కేంద్రమైన నర్సరావుపేటలో ఏర్పాటు చేసిన 'కలెక్టర్ విత్ లంచ్' కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడారు. ఆహ్లాదకరమైన, ప్రశాంత వాతావరణం ప్రభుత్వ పాఠశాలల్లో ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల్లో క్రమశిక్షణ ఉంటుందన్నారు. లక్షల మందితో పోటీ పడి ఎంపికైన ఉపాధ్యాయుల శిక్షణ ఉన్న చోట విద్యార్థులు రాణించేందుకు, అద్భుత ఫలితాలు సాధించేందుకు అవకాశాలు ఉంటాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దినప్పుడే తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపు చూస్తారని చెప్పారు. నియోజకవర్గ పరిధిలో 10వ తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 598, 596 మార్కులు సాధించిన పావని, సమీరాలకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున అందజేశారు. 593 మార్కులు సాధించిన అమూల్యతో పాటు 580 మార్కులు పైన సాధించిన 13 మందికి రూ.50 వేలు నగదు ప్రోత్సాహక బహుమతులు ప్రకటించారు. 85 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలోని ఉపాధ్యాయులకు రూ.10వేలు చొప్పున అందజేస్తానని తెలిపారు.



కలెక్టర్ నుండి అవార్డులు అందుకున్న ఈపూరు మోడల్‌స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-ఈపూరు

పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఈపూరు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు జి.నాగసాయి తేజ (586), జి.కీర్తన (580)ను నరసరావుపేటలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు మెడల్స్, షీల్డ్ అందజేసి అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు. ప్రిన్సిపాల్ ఇనగంటి సునీల్ పాల్గొన్నారు.

ఇవిగో.. మా పిల్లల మార్కులు..

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కొప్పునూరు జెడ్‌పి పాఠశాల హెచ్ఎం ఐవి.నాగమణి ఆధ్వర్యంలో, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు ఆడియో ద్వారా, కరపత్రాలు ద్వారా ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం కొప్పునూరు, నాగులవరం, భోదనంపాడు, సుబ్బారెడ్డిపాలెం, బెల్లంకొండవారిపాలెం, అలుగురాజుపల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. విద్యార్థులు సాధించిన మార్కులను ఆ విద్యార్థులతోనే ప్లకార్డులు పట్టించి ప్రదర్శించారు. ఈ సందర్భంగా హెచ్ఎం నాగమణి మాట్లాడుతూ కొప్పునూరు పాఠశాలలో గత 36 సంవత్సరాలలో కనీవినీ ఎరుగని రీతిలో సంచుల అజయ్ 548 మార్కులు, పందిరి రమ్య 537, కేతిపల్లి ఆకీరా నందన్ 533, కాసు వెంకట సాయి గోపిరెడ్డి 518, కంభాల మణికంఠ 508 మార్కులు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పౌలురాజు, అప్పారావు, శ్రీనివాసరావు, పెదయాసవ్, రామ్మోహన్, నారాయణ, ప్రసాదరావు పాల్గొన్నారు.



మార్కుల సాధించిన విద్యార్థులతో కలిసి ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు



సమీక్షలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చెడ్డపేరు తేవాలనుకుంటే సస్పెండ్ చేస్తాం : ఎమ్మెల్యే

మున్సిపల్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో సమీక్ష - తాగునీటి సరఫరాలో లోపాలపై ఆగ్రహం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలనే దురుద్దేశంతో పనిచేసే అధికారులను సస్పెండ్ చేస్తామని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు. చెరువుల నిండా నీరున్నా ప్రజలకు సరిగా ఎందుకు సరఫరా చేయడం లేదని మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ప్రశ్నించారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్య తన దృష్టికి వచ్చేదాక అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి సమస్య ఎక్కువగా ఉన్న పండరీపురం, మద్దినగర్, వెంగళరెడ్డి నగర్, 10వ వార్డు, 12వ వార్డు, 38వ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమస్య ఉందని తెలిస్తే అర్ధరాత్రి, అపరాత్రి అని లేకుండా స్పందించాలని, ఏ వార్డులోనూ తాగునీటి సమస్య రాకూడదని స్పష్టం చేశారు. పైపులైను లీకేజీ మరమ్మతుల్లో జాప్యం చేయొద్దని, కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులను త్వరగా చేయించాలని ఆదేశించారు. వారంలోగా పనులు పూర్తయ్యేలా చూస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఇఇ చెప్పారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, డిఇ రహీం, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి టి.రాజారమేష్, కౌన్సిలర్లు గంగా శ్రీనివాసరావు, మౌలాలి పాల్గొన్నారు.



డాక్టర్ శ్రీనివాసరెడ్డిని సత్కరిస్తున్న ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్స్ అసోసియేషన్

పల్నాడులోనే హైదరాబాద్ స్థాయి వైద్యం

అంజిరెడ్డి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డికి ఆర్ఎంపి, పిఎంపిల సత్కారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఉన్నతమైన నాణ్యతా ప్రమాణాలతో పల్నాడు, ప్రకాశం, బాపట్ల జిల్లాల ప్రజలకు హైదరాబాద్, విజయవాడ, గుంటూరు వంటి మహా నగరాల్లో నిర్వహించే క్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డిని బాపట్ల జిల్లా మార్టూరు మండలం ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా నరసరావుపేట హాస్పిటల్‌లో ఆర్ఎంపి వైద్యులు మాట్లాడుతూ మార్టూరు పరిసర ప్రాంత ప్రజలకు తమ పరిధి దాటి వైద్య సేవలు అవసరమైతే డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్‌కు సిఫార్సు చేస్తున్నామన్నారు. వైద్య సేవలు పొంది వ్యాధి తీవ్రత తగ్గిన తర్వాత బాధితులు హాస్పిటల్ వైద్య సేవలు గురించి ప్రశంసిస్తున్నారన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ, ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పిడుగురాళ్ళ, మాచర్ల, నరసరావుపేటలోని తమ హాస్పిటల్స్‌లో మెరుగైన వైద్య సేవలు అన్ని వర్గాల వారికి తక్కువ ఫీజుతో అందించడమే తమ లక్ష్యమన్నారు. ఖరీదైన కార్పొరేట్ వ్యవస్థకు దీటుగా ఖరీదైన టెస్టులు తక్కువ ధరలతో పల్నాడు ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. తక్కువ ఫీజుతో తమ హాస్పిటల్‌లో న్యూరో, గుండె, లివర్, కిడ్నీ ఇతర అన్ని విభాగాలలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్టూరు పిఎంపి, ఆర్ఎంపి అధ్యక్షులు పీర్ బాషా, పిఎంపి, ఆర్ఎంపిలు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



రూ.5 నాణేలు మింగిన బాలుడు

ఆపరేషన్ లేకుండానే వెలికి తీత

నరసరావుపేటలోని శకుంతల జనరల్, గ్యాస్ట్రో లివర్ కేర్ హాస్పిటల్‌లో అరుదైన వైద్యం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఐదు రూపాయల నాణేలు రెండింటిని మింగిన ఎనిమిదేళ్ల బాలుడి కడుపు నుండి వాటిని ఎటువంటి ఆపరేషనూ అవసరం లేకుండా ల్యాప్రోస్కోపి ద్వారా పేగు మధ్య చిక్కుకున్న నాణేలు బయటకు తీసి బాలుడిని కాపాడారు. ఈ చికిత్సను నరసరావుపేట శకుంతల జనరల్ గ్యాస్ట్రో లివర్ కేర్ హాస్పిటల్‌లో చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ అధినేత డాక్టర్ ఐలా శ్రీనివాస్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా సంతమాగులూరుకు చెందిన బాలకృష్ణ, సుజాత దంపతుల కుమారుడు ఎనిమిదేళ్ల జోగేంద్ర 5 రూపాయల నాణేలు మింగాడని, నలతగా ఉంటూ కొద్దిపాటి అస్వస్థతకు గురైన బాలుడు అసలు విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పగా వారు తమను సంప్రదించారన్నారు. ప్రాథమిక పరీక్షల ద్వారా పేగులకు మధ్య ఇరుక్కున్న నాణేలు గుర్తించి ల్యాప్రోస్కోపి ద్వారా రక్తస్రావం కాకుండా నాణేలను బయటకు తీశామన్నారు. ప్రస్తుతం బాలుడి పరిస్థితి నిలకడగా ఉందన్నారు. పిల్లలు ఏదైనా మింగి అస్వస్థతకు గురైతే వెంటనే తొలగించడం, వాంతిని ప్రేరేపించడం చేయరాదన్నారు. అలా చేయడం వల్ల ఆ వస్తువు అన్నవాహిక నుండి వాయు మార్గంలోకి వెళ్లవచ్చన్నారు. కొన్ని సందర్భాలలో ప్రమాదకరమని చెప్పారు. నాణేలు, వస్తువులు మింగిన చిన్నారులు దగ్గు, ఉక్కిరిబిక్కిరి కావడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గొంతు నొప్పి, రక్తంతో కూడిన లాలాజలం, ఆహారం, నీరు మింగడంలో ఇబ్బంది, తినడానికి ఇబ్బంది, కడుపు నొప్పి, వాంతులు, రక్తం కారడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. కొంతమంది పిల్లల్లో ఎటువంటి లక్షణాలూ కనిపించకపోవచ్చన్నారు. తమ హాస్పిటల్ ఇటువంటి క్లిష్టమయిన చికిత్సలు తక్కువ ఫీజులతో విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



వాడవాడల అరుణపతాకాలను ఆవిష్కరించండి : సిపిఎం

ప్రజాశక్తి -పెదనందిపాడు

ప్రపంచ కార్మిక పర్వదినం మేడే సందర్భంగా వాడవాడల అరుణపతాకాలను ఆవిరిష్కరించాలని సి.పి.ఎం.జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు చెప్పారు. మంగళవారం పెదనందిపాడు తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రంలో సిపిఎం సమావేశం నాయకులు జంపని రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈస ందర్భంగా పాశం రామారావు మాట్లాడుతు కేంద్రంలో బి.జె.పి.అధికారం లోకి వచ్చాక అనేక సంవత్సరాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి పెట్టుబడి దారులకు , కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా చట్టాలలో మార్పులు చేశారని చెప్పారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం మేడే స్పూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి డి రమేష్‌బాబు, నాయకులు దేవరకొండ ముద్దన వెంకటేశ్వర్లు, కాపు వెంకట సుబ్బారావుపాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు



మాట్లాడుతున్న ఎం రవి

రాజధానిలో మేడే ఉత్సవాలు జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

రాజధానిలో మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి కోరారు. ఉండవల్లి సిపిఎం కార్యాలయంలో సంకురు ఇమ్మానియేల్ రాజు అధ్యక్షతన జరిగిన సిపిఎం సమావేశంలో ఎం రవి మాట్లాడారు. రాజధాని అమరావతి లోని వివిధ గ్రామాలలో 139 వ మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ వారి మెప్పుకోసం కార్మికులు ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని అన్నారు. మరోవైపు నూతన వ్యవసాయ విధానాల పేరుతో వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించి రైతులను రోడ్డుపాలు చేస్తుందని అన్నారు. రాజధాని లోని వివిధ గ్రామాలలో మే డే ని పురస్కరించుకొని 35 సెంటర్లలో అరుణ పతాకాలను ఆవిష్కరించనున్నట్లుగా రవి తెలిపారు. సమావేశంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు ఏం భాగ్యరాజు టి బక్కిరెడ్డి వల్లభాపురం వెంకటేశ్వరరావు గైరబోయిన నాగేశ్వరరావు కె రామకృష్ణ ఎస్కే ఖాదర్ బాబా పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌ల రద్దు కోసం పోరాటానికి సిద్ధం కావాలి

ప్రజాశక్తి-గుంటూరు

చికాగో అమరవీరుల స్ఫూర్తితో లేబర్ కోడ్‌ల రద్దుకు పోరాడాలని ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కొండారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక లాడ్జి సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంతర్జాతీయ కార్మికవర్గ పోరాట దీక్ష దినం 139వ మేడే కరపత్రాలను ప్రగతిశీల కార్మిక సమాఖ్య గుంటూరు నగర కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కొండారెడ్డి మాట్లాఉడతూ 1886లో చికాగో కార్మికులు పోరాట ఫలితంగా వచ్చిన ఎనిమిది గంటల పనివిధానం, ఇతర కార్మిక హక్కులు, చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు. వాటి స్థానంలో 2021లో 4 లేబర్ కోడ్లను తెచ్చి కోట్లాది మంది కార్మికుల శ్రమను బడా కార్పొరేట్లకు దోచి పెడుతుందని విమర్శించారు. లేబర్ కోడ్‌ల రద్దుకు కార్మికులు సిద్ధం కావాలన్నారు.కార్యక్రమంలో నగర కార్యదర్శి ఎన్.పోతురాజు, నాయుకలు కె.యోహాన్, ఎం రాజశేఖర్, పి.ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



కార్మికులతో మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ



మంగళగిరి రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎస్ చంగయ్య

ప్రజాశక్తి - చేబ్రోలు

లేబర్ కోడ్ లు రద్దు చేయాలని అన్ని జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20 న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం పొన్నూరులో జరిగిన మున్సిపల్ కార్మికుల గేట్ మీటింగులో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ ప్రయత్నాన్ని కార్మిక వర్గం చైతన్యంతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులను కాపాడుకోకపోతే కార్మికుల బ్రతుకులు ప్రశ్నార్థకం అవుతాయని అన్నారు. మున్సిపల్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న సంక్రాంతి కానుక రూ.1000, రెండు నెలల హెల్త్ అలవెన్స్ విడుదల చేయాలని, సమ్మె కాలపు బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అప్కాస్ రద్దు చేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. మున్సిపల్ పట్టణంలో గత ఏడు నెలలుగా పనిచేస్తున్న రోజువారి కార్మికులకు పెండింగ్ జీతాలు తక్షణమే విడుదల చేయాలని కోరారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షులు యన్ రమేష్ బాబు మాట్లాడుతూ కార్మిక దినోత్సవం మేడే లో కార్మికులు అందరూ పాల్గొని మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు. సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీలందరూ భాగస్వాములు కావాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు మండల గౌరవాధ్యక్షులు సిహెచ్ హనుమంతరావు కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం చేబ్రోలు లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కుల పరిరక్షణకై జరిగే సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సమ్మె సందర్భంగా 17న బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - మంగళగిరి

మే 20వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మంగళవారం మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో జరిగిన కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, ఏఐటీయూసీ నాయకులు ఏ ప్రభాకర్ అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గతంలో కార్మిక వర్గం పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాల లను రద్దు చేయడం జరిగింది అన్నారు. కార్మికుల పట్ల నిరంకుశంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉందని అన్నారు. 8 గంటల పని దినాన్ని మార్చేసి గంటలు పెంచడం జరిగిందని అన్నారు. ఎనిమిది గంటల పని దినం కోసం అనేక పోరాటాలు చేసి ప్రాణాలర్పించి మేడే రోజున సాధించుకోవడం జరిగిందని అన్నారు. అలాంటి హక్కులను కూడా కాలరాస్తున్నారని విమర్శించారు. ఏఐటీయూసీ నాయకులు ఏ ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులకు నష్టం కలిగించే మూడు నల్ల చట్టాలను తీసుకురావడం జరిగింది అన్నారు. దీనికి వ్యతిరేకంగా రైతులు ప్రాణాలు అర్పించి రద్దు చేయించడం జరిగిందని అన్నారు. అయినప్పటికీ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దొడ్డి దారిన అమలు చేస్తున్నారని విమర్శించారు. ఏఐఎఫ్టీయూ న్యూ నాయకులు కే కోటేశ్వరరావు మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో దేశంలోని నిరంకుశ కార్మిక చట్టాల రద్దు కోసం, కార్మిక హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. వైయస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులు ఆర్ శ్రీనివాసరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కే జీవన్ సాగర్ లు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలు ఆలంబిస్తున్న నరేంద్ర మోడీకి సారత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నరేంద్ర మోడీకి గుణపాఠం చెప్పాలని అన్నారు. కాగా సమావేశంలో 15 రోజులు ముందు సమ్మె నోటీస్ ఇవ్వాలని, మే 17వ తేదీన బైక్ ర్యాలీ నిర్వహించాలని తీర్మానించడం జరిగింది. సమావేశంలో సిఐటియు సీనియర్ నాయకులు జెవి రాఘవులు, వివి జవహర్లాల్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, ఆటో యూనియన్ నాయకులు టి శ్రీరాములు, భావన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు టి శ్రీనివాసరావు, ఎయిమ్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే బుజ్జి బాబు, జి శ్రీనివాసరావు, సిఐటియు మంగళగిరి రూరల్ నాయకులు యు దుర్గారావు, ఏఐటీయూసీ నాయకులు చిన్ని సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి నాగేశ్వరరావు, కార్మిక సంఘాల నాయకులు ఆర్ సాంబశివరావు, వైయస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులు ఎన్ నాగరాజు, డి అమరేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

పనులు చేసినా నెలల తరబడి కూలి ఇవ్వడం లేదు

వ్యకాస నాయకుల ఎదుట ఉపాధి హామీ కూలీల ఆవేదన

ప్రజాశక్తి - తాడికొండ

మండలంలోని మోతాడక గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు రావాల్సిన 15 వారాల బకాయిలను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు . మంగళవారం మోతాడ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు తాడికొండ మండలం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి .భద్రయ్య ఉపాధి హామీ పని ప్రదేశాన్ని పరిశీలించి ఉపాధి హామీ కార్మికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్మికులు మాట్లాడుతూ గత జనవరి నుండి మేము చేసిన పనులకు డబ్బులు చెల్లించలేదని దీనితోటి ఉపాధి హామీ కార్మికులు డ్వాక్రా గ్రూప్ అప్పులను, ప్రైవేటు అప్పులను చెల్లించడం కోసం ఇతర పనులకు వెళ్లాల్సి వస్తుందని వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నెలలు తరబడి చేసిన పనికి డబ్బులు చెల్లించకపోతే మేము ఎలా బ్రతకాలో తెలియడం లేదని ఆవేదన చెందుతూ ఈ కాలంలో నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి మాపై భారాలు విపరీతంగా పడి అప్పులు చేయాల్సి వస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ ఉపాధి హామీ బకాయిల సమస్య పరిష్కారానికి మే నెల 5వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో ఆందోళన జరుగుతుందని దీనిలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు. ప్రభుత్వం కనీస వేతనంగా 307 రూపాయలు గా నిర్ణయించిందని కానీ మోతాడక గ్రామంలో ఏ గ్రూపుకు 200కు మించి బిల్లు పడడం లేదని తెలిపారు. ఉపాధి హామీ అనేక మంది త్యాగాలు చేసిన ఫలితంగా వచ్చిందని ఇది పాలకుల బిక్ష కాదని పని హక్కు చట్టంగా కమ్యూనిస్టుల చొరవతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చిందని తెలిపారు. దీనిని రక్షించుకునేందుకు అందరం కలిసికట్టుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.



మోతడకలో ఉపాధికూలీలతో మాట్లాడుతున్న ఈమని అప్పారావు

ప్రజాశక్తి - దుగ్గిరాల : ఉపాధి హామీ పనులు జరిగే చోట కూలీలకు ప్రభుత్వం ఎటువంటి సదుపాయాలు కల్పించడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు అన్నారు. మండలంలోని ఈమని గ్రామంలో మంగళవారం ఆయన ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. గతంలో ఉపాధి హామీ పనులలో పాల్గొనే కూలీలకు మజ్జిగ మంచినీరు సౌకర్యం కల్పించి టెంట్ వేసే వారని ప్రస్తుతం అటువంటి సదుపాయాలు ఏమీ లేవు అన్నారు. రోజుకు 300 రూపాయలు కూలి ఎక్కడ అమలు కావడం లేదన్నారు. పని చేసిన తర్వాత 5,6 వారాలకు గాని వేతనం చెల్లించడం లేదన్నారు. 100 రోజులు పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు కూలీ చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏం చెంచురాజు ఎం సత్యశ్రీ, ఎన్ కృష్ణమూర్తి శివ నాగేశ్వరమ్మ బాబురావు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.



ఈమని గ్రామంలో కూలీలతో మాట్లాడుతున్న జెట్టి బాలరాజు




వావిలాలకు నివాళి అర్పిస్తున్న అంబటి, సుధీర్‌బార్గవ్‌రెడ్డి

వావిలాలకు ఘనంగా నివాళులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

స్వతంత్ర సమరయోధుడు, గాంధీయవాది వావిలాల గోపాల కృష్ణయ్య 22వ వర్ధంతి వేడుకలను మంగళవారం స్థానిక వావిలాల స్మృతి వనంలో వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ సుధీర్ భార్గవ్ రెడ్డితో కలసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ జీ పిలుపును అందుకొని స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని అనేక సార్లు జైలు జీవితం గడిపిన ధీరోదత్తుడు వావిలాల అంటూ కొనియాడారు. వరుసగా మూడు పర్యాయాలు శాసన సభ్యుని గా గెలిచి నిస్వార్ధ సేవకు చిరునామాగా ప్రజలకు గుండెల్లో నిలిచారన్నారు. అయన అనుసరించిన మార్గంలో నేటి యువత ముందుకు సాగాలన్నారు. అనంతరం వావిలాల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



దీక్షల్లో పాల్గొన్న ఆర్టీసీ ఉద్యోగులు

రెండో రోజు కొనసాగిన ఆర్టీసీ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - వినుకొండ

పెండింగ్లో ఉన్న సమస్యలు అయిన 1/2019 సర్క్యులర్ అమలు, ట్రాన్సుర్ పాలసీ, అక్రమ సస్పెన్షన్లు, రిమూవర్స్, మహిళలకు చైల్డ్ కేర్ సెలవులు, ఈహెచ్ఎస్ స్థానంలో పాత పద్ధతిలో వైద్యం, డిప్యూటేషన్ విధానం కొనసాగింపు, ఆగి పోయిన ప్రమోషన్లు పునరుద్ధరణ సాధన కొరకు ఏపీ పిటిడి, నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రెండవ రోజైన మంగళవారం వినుకొండ ఆర్టీసీ డిపో ప్రాంగ ణంలోని ఎన్.ఎం.యు కార్యాలయంలో ఎన్ఎంయు కార్యదర్శి వి.ఎస్.పి నాయక్, ముప్పాళ్ళ శ్రీను ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వినుకొండ ఆర్టిసి డిపో ఎన్.ఎం.యు.ఐ సభ్యు లు అధిక సంఖ్యలో హాజరై సంఘీభావం తెలియజేశారు. దీక్షల్లో యూనియన్ సభ్యులైన ఆర్ శ్రీను, మస్తాన్, సీతారెడ్డి, రామా రావు, కపారావు, ఇజ్రాయిల్, కీర్తి, విజయలక్ష్మి, మేరీ కుమారి, రేవతి పాల్గొన్నారు.



గ్రంథాలయంలో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

విద్యార్థిని విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని మాచర్ల శాఖ గ్రంథాలయ ఇంచార్జ్ అధికారి కె. ఫణిభూషణ్ అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరాలు రెండో రోజు మంగళవారం పట్టణంలోని గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాచరచన, కాన్సెప్ట్‌పై స్టోరీస్, మ్యూజికల్ చైర్ గేమ్ ప్రోగ్రామ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఇంచార్జ్ అధికారి ఫణి భూషణ్ మాట్లాడుతూ గ్రంథాలయం ఆవరణలో40 రోజులు పాటు నిర్వహిస్తున్న వేసవి శిబిరాలకు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించి పంపించాలని కోరారు. ఈ శిబిరంలో కథలు చదివి వినిపించడం, పుస్తకాలు చదవడం, పుస్తక సమీక్ష లు, కథలు చెప్పడం, ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్‌లో శిక్షణ ఇస్తారని తెలిపారు.

రేషన్ బ్లాక్ మార్కెట్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - నకరికల్లు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేచారపు అనురాధ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీటీసీలు మాట్లాడుతూ కొన్ని శాఖల అధికా రులు సర్వసభ్య సమావేశానికి హాజరు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో రేషన్ బియ్యం ఇవ్వకుండా డబ్బులు పంచుతున్నారని అదేమని అడిగితే మీ దిక్కున చోట చెప్పుకోండి అని రేషన్ డీలర్లు బెదిరిస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్ తరలించి సొమ్ములు చేసు కుం టున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను కోరారు. హౌసింగ్ లోన్లకు పొజిషన్ సర్టి ఫికెట్ కోసం భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఎంపీటీసీలు ఆరోపించారు. రాబోయే విద్యా సంవత్స రానికి విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్టును



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో కాశయ్య

అందిస్తున్నారని తెలిపారు. ఎంపీడీవో కాశయ్య మాట్లా డుతూ సర్వసభ్య సమావేశానికి హాజరుకాని కొన్ని శాఖల అధికారులపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తా మని ఎంపీటీసీలకు హామీ ఇచ్చారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షులు మేడం ప్రవీణ్‌కుమార్ రెడ్డి, హుస్సేన్ బి బాష, ఎంపీటీసీలు, సర్పంచులు, హౌసింగ్ డి ఈ వెంకటేశ్వరరెడ్డి, వ్యవసాయశాఖ అధికారి దేవదాసు, ఆర్ఐ సిద్దయ్య పాల్గొన్నారు.

సులభంగా భవన నిర్మాణ ప్లాన్ అనుమతులు : కమిషనర్

ప్రజాశక్తి - మాచర్ల :

స్వీయ ధృవీకరణ-2025 పథకంలో భాగంగా స్వీయ ధృవీకరణ అంగీకార పత్రం ద్వారా భవన నిర్మాణ ప్లాన్ అనుమతులు సులభంగా పొందవచ్చునని మున్సి పల్ కమిషనర్ డి. వేణుబాబు మంగళవారం తెలిపారు. ఇందులో భాగంగా పురపాలక సంఘ పరిధిలోని ప్రజలు మున్సిపల్ కార్యాలయ లైసెన్సు పొందిన లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్, సర్వేయర్స్, ఇంజనీర్ల ద్వారా గ్రామ కంఠము, అప్రూవల్ లేఅవుట్లు, సర్క్యులేషన్ ప్లాన్ అనుమతి పొందిన ప్రాంతము, ఓల్డు బిల్డ్‌అప్ ఏరియా ప్రాంతాలలో నివాసము కోసం భవన నిర్మాణ అనుమతులు పొందేం దుకు స్వీయ ధృవీకరణ పత్రం సమర్పించి సులభంగా, వేగంగా ప్లాన్ అనుమతులు పొందుటకు ప్రభుత్వం అవ కాశం కల్పించిందన్నారు. అసక్తిగల అభ్యర్థులు ఐటిఐ, డిప్లమో, బిటెక్‌లలో సివిల్ కోర్సు చేసిన వారు పురపాలక సంఘ కార్యాలయానికి నేరుగా కాని, ఎపిడివి ఎమ్ఎస్ పోర్టల్ ద్వారా గాని లైసెన్స్, టెక్నికల్ పర్సన్స్, సర్వేయర్లు, ఇంజనీర్ల లైసెన్సుల కొరకు దరఖాస్తు చేసుకొని బిల్డింగ్ ప్లాన్ అనుమతుల లైసెన్సు పొందాలన్నారు. భవన నిర్మాణ అనుమతులు, నూతన ఎల్‌టిపి లైసెన్సుల కోసం మున్సిపల్ ఆఫీస్ హెల్ప్‌డెస్క్ నెం. 9059190746 ను సంప్రదించాలని కమిషనర్ వేణుబాబు సూచించారు.

మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



ఉచిత కుట్టు శిక్షణా తరగతులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - యడ్లపాడు

ఆడబిడ్డలు ఇంటి గడప దాటి సమాజ అభివృద్ధికి వెలుగులు పంచుతూ..స్వశక్తితో స్వయం ఉపాధి సాధించి రాష్ట్ర ప్రగతిలో కీలక భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన యడ్లపాడు గ్రామంలోని జగ్గాపురం రోడ్డులోని రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణా తరగతులను ప్రారంభించారు. మహిళలతో మాట్లాడి వారి కుటుంబ స్థితిగతులు తెలుసుకొని, స్వ యం ఉపాధి ద్వారా జీవన ప్రమాణాలు మెరుగు పర్చు కోవాలని సూచించారు. కుట్టుపనిలో ప్రావీణ్యం సాధించి, మీతోపాటు పొరుగువారికి కూడా ఉపాధి కల్పించే స్థాయి కి ఎదగాలని ఆకాంక్షించారు. గృహిణుల కోసం త్వరలో వర్క్‌ఫ్రమ్ హోమ్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనుందని తెలిపారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్, ఈబీసీ కార్పొరేషన్ సంయుక్త సహకారంతో ఈ కార్య క్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎంపీడీవో హేమలతా దేవి, టీడీపీ నాయకులు సాయిబాబు, రాఘవయ్య, పోపూరి వెంకటరత్తయ్య, అంజేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

ఘనంగా మద్దిరాలమ్మ తల్లి తిరునాళ్ల

ప్రజాశక్తి - ఈపూరు

మండలంలోని కొండ్రముట్లపాలెంలో మద్దిరాలమ్మ తల్లి తిరునాళ్ల మంగళవారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.గ్రామస్తులు రెండు భారీ విద్యుత్ ప్రభాలను నిర్మించి వాటిపై సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను అలరించాయి.

రూ.5 లక్షల చెక్కు పంపిణీ

ప్రజాశక్తి - పెదకూరపాడు

సంకు నాగేశ్వరావు కుటుంబానికి పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ రూ. 5లక్షల చెక్కును మంగళ వారం నియోజకవర్గ కార్యాలయంలో అందజేశారు. పార్టీ కార్యకర్త నాగేశ్వరావు ప్రమాదవశాత్తు మరణించారు. పార్టీ పరంగా అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రమేష్, మాజీ ఎంపీపీ గల్లా బాబురావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

ప్రభుత్వ సాంఘీక సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి - నాదెండ్ల

నాదెండ్ల మండలం కనపర్రు గ్రామం శివారు మగినంపాడు నందు మంగళవారం ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కార్యకర్తల సదస్సులో వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ సుబ్బారావు ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. సాంఘీక సంక్షేమ హాస్టళ్లలో పలు సమస్యలు ఉన్నాయనీ వాటిని పరిష్కరించాల న్నారు. పెరుగుచున్న నిత్యావసర సరుకుల ధరలకు అను గుణంగా డైట్ చార్జెస్ పెంచాలనీ, నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన ఫుడ్ అందేలా చూడాలని, మౌలిక వసతులు లేని చోట కల్పించాలని, హాస్టళ్లలో వాచ్‌మెన్, కమాటి, కుక్ లాంటి ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కనీస వేతనాలుఅమలు చేయాలని, హాస్టల్స్ లో పనిచేసే సిబ్బందిని అధికారులు వద్ద లేదా ప్రతి నిధుల వద్ద డిప్టేషన్ పై పనిచేసే విధానాలకు స్వస్తి పల కాలని, నాణ్యమైన బియ్యాన్ని సప్లై చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎం నరేష్, కే బాలస్వామి, ఎం పవన్, బి బాబ్జి పాల్గొన్నారు.



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఏపీడీ వెంకట నారాయణ

ఉపాధి పనులు పరిశీలించిన ఏపీడీ

ప్రజాశక్తి - నకరికల్లు

ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు పాల్పడిన సిబ్బం దిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏపీడి వెంకట నారాయణ తెలిపారు. మండలంలోని కుంకల గుంట గ్రామంలో జరుగుతున్న పంట కాలవల ఉపాధి పనులను బుధ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీడీ వెంకటనారా యణ మాట్లాడుతూ సమయపాలన పాటించి ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేయాలని తెలిపారు. మస్టర్లను పరిశీలించి సం తృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ వెంకట రమణారావు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



సెక్టార్ల సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ సరళ

కిశోర బాలికలను అప్రమత్తం చేసే బాధ్యత అంగన్‌వాడీలదే

ప్రజాశక్తి - బెల్లంకొండ:

సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు పట్ల కిశోర బాలికలను అప్రమత్తం చేయవలసిన బాధ్యత అంగన్వాడి టీచర్లపై ఉందని క్రోసూరు ప్రాజెక్టు సిడిపిఓ బి. సరళ అన్నారు. మంగళవారం బెల్లంకొండ మండల పరిధిలోని బెల్లంకొండ సెక్టారు, మచాయపాలెం సెక్టార్ల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె. మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల పరిధిలో కిశోర వికాసం సమ్మర్ క్యాంపులను మే 2 తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు నిర్వహించాలని కోరారు. కిశోర బాలికలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. బెల్లంకొండ సెక్టార్ సూపర్వైజర్ పరి మళ, మాచాయిపాలెం. సూపర్వైజర్ వనిజ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

తిరుకుటుంబ దేవాలయ ప్రతిష్ట

ప్రజాశక్తి - అచ్చంపేట

మండలం పరిధిలోని తాడువాయి గ్రామంలో నిర్మించిన తిరుకుటుంబ దేవాలయ ప్రతిష్టను మంగళవారం నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు పాల్గొన్నారు. ఆయనను గుంటూరు పీఠాధిపతులు మహా ఘన చిన్నబత్తిని భాగ్యయ్య, చర్చి ఫాదర్ సత్కరించారు.

చికిత్స పొందుతూ మహిళా కూలీ మృతి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :



కూరాకుల కాశమ్మ

కందిపప్పు మిల్లులో ప్రమాదవశాత్తు బెల్టు కింద పడి తీవ్ర గాయాల పాలైన మహిళా కూలీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమ వారం రాత్రి మృతి చెందింది. వివరాల్లోకి వెళితే వెల్దుర్తి మండలం రచ్చమల్లపాడు గ్రామానికి చెందిన కూరాకుల కాశమ్మ (44) రోజు లాగానే ఈనెల 13న మాచర్ల మండలం రాయవరం జంక్షన్‌లోని తపస్వి లక్ష్మీ బాలాజీ డాల్ ఇండస్ట్రీస్‌లో పనిచేసేందుకు మిల్లుకు వెళ్లింది. ప్రమాదవశాత్తు బెల్టు ఊడిపడటంతో కాశమ్మ కాలికి నడుముకి బలమైన గాయా లయ్యాయి. మాచర్లలో ప్రథమ చికిత్స జరిపి మెరుగైన వైద్య నిమిత్తం నరసరావుపేటలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్పించగా నడుముకు, కాలుకు శస్త్ర చికిత్స చేశారు. చికిత్స పొందు తూ కాశమ్మ మృతి చెందింది. కాశమ్మ భర్త నరసింహారావు కరోనా సమయంలో మృతి చెందారు. కాశమ్మకు ఇరువురు ఆడపిల్లలు, ఒక మగ పిల్లవాడు ఉన్నారు. కాశమ్మ మృతదేహానికి మంగళ వారం మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాచర్ల రూరల్ ఎస్సై రవిబాబు తెలిపారు.



రవీంద్రకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న బిసి నాయకులు

మేయర్ రవీంద్రకు బిసి సంక్షేమ సంఘం అభినందనలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర మేయర్‌గా ఎన్నికైన కోవెలమూడి రవీంద్ర(నాని)కి ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్, ఇతర నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. గుంటూరులోని మేయర్ కార్యాలయంలో ఆయనను కలిసి బొకే అందచేసి అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లే ఈశ్వరరావు, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కె.హనుమంతరావు, నాయకులు ఉప్పుటూరి పేరయ్య, అడకా శ్రీనివాసరావు, ఎ.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల మానవహారం

ప్రజాశక్తి -తాడికొండ

జమ్ము కాశ్మీర్ పెహల్గాం ఉగ్రదాడి దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ పొన్నెకల్లులో మంగళ వారం అంగన్వాడీలు సత్రం సెంటర్ నుండి పంచా యతీ వరకు ర్యాలీ అనంతరం మానవహారం నిర్వహించారు. మతోన్మాద దాడులను తిప్పి కొట్టాలని, మత సామరస్యాన్ని కాపాడండి అంటూ నినాదాలు చేశారు. మతం మానవాళి శ్రేయస్సు కోరుతుంది తప్ప హింసను కోరదని అన్నారు. అన్నదమ్ముల్లా కలిసి ఉంటున్న తమ మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడానికి తీవ్రవాదులు ప్రయత్నిస్తున్నారని ఇది దేశంలో చెల్లదని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్రావు సిపిఎం మండల కార్యదర్శి చింతల భాస్కరరావు రైతు సంఘ నాయకులు కే పూర్ణ చంద్రరావు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కిల్కారి కాల్ సేవలుపై శిక్షణ

ప్రజాశక్తి - మేడికొండూరు

మేడికొండూరు మండలంలోని మందపాడు గ్రామ ప్రాథమిక వైద్య సెంటర్లో గర్భిణీలు, బాలింతలకు కిల్కారి కార్యక్రమ పై మంగళవారం ఏఎన్ఎంలకు, ఆశ వర్కర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ప్రోగ్రాం అధికారి రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కిల్కారి ప్రోగ్రాంను గర్భిణీ, బాలింతల కొరకు ప్రవేశం పెట్టినట్లు తెలిపారు. దీని ద్వారా తల్లీ, బిడ్డల ఆరోగ్య సమాచారం తెలుసుకోవడమే కాకుండా గర్భిణీ 4వ నెల మొదలుకొని, పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు సూచనలు, సలహాలు వస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్ నెంబర్ 01244451660 ని గర్భిణీలు, బాలింతలు వాళ్ల వ్యక్తిగత మొబైల్‌లో సేవ్ చేసుకుంటే వారానికి ఒకసారి కాల్ చేసి పూర్తిగా సమాచారాన్ని తెలుపుతారన్నారు.కార్యక్రమంలో డాక్టర్ కే పద్మలత, డాక్టర్ ఈ శ్రీనివాసరెడ్డి, పిహెచ్ఎన్ఎం గిరిజ, ఎంపీఈవో అశోక్ కుమార్, హెచ్ ఎస్ చంద్రశేఖర్ పాలుగోన్నారు. అనంతరం గ్రామంలోని గర్భిణీ , బాలింతల ఇళ్ల వద్దకు కిల్కారి సేవలు అడిగి తెలుసుకున్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్



ఆళ్ల కోటి రత్నమ్మ

మంగళగిరి మండలం రామచంద్రాపురానికి చెందిన శతాధిక వృద్ధురాలు ఆళ్ల కోటి రత్నమ్మ (104) సోమవారం రాత్రి మృతి చెందారు. ఆమె కుమారుడు ఆళ్ల రంగారెడ్డి మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ఆలయ ధర్మకర్తగా పని చేశారు. శతాధిక వృద్ధు రాలు కోటి రత్నమ్మ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేస్తూ ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కాటూరి శిల్పశాలలో భారీ పెడస్టల్ విగ్రహం

ప్రజాశక్తి-తెనాలిరూరల్



అమరావతి విగ్రహాన్ని సందర్శిస్తున్న నన్నపనేని, సుబ్రహ్మణ్యం

దేశవ్యాప్తంగా కాటూరి ఆర్ట్ గ్యాలరి మరింత ప్రాచుర్యం పొందాల్సిన ఆవశ్యకత ఉందని మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి అన్నారు. తెనాలి ప్రాంత వాసిగా కళలను ప్రోత్సహించేందుకు కాటూరి శిల్ప శాలను ప్రపంచదృష్టి ఆకర్షించేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. మంగళవారం కంచర్లపాలెంలోని కాటూరి ఆర్ట్ గ్యాలరీలో ఏర్పాటుచేసిన మేక్ ఇన్ ఇండియా అమరావతి పున:నిర్మాణం భారీ విగ్రహాన్ని కుమార్ పంప్స్ అధినేత కొత్తా సుబ్రహ్మణ్యంతో కలసి తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాటూరి శిల్పాలను ప్రపంచం వీక్షించేలా ప్రయత్నాలు చేయాలని రాష్ట్ర మంత్రులను కోరారు. సూర్య శిల్పశాల వ్యవస్థాపకులు కళారత్న కాటూరి వెంకటేశ్వరరావు, రవి చంద్ర చేతుల్లో రూపుదిద్దుకున్న మేక్ ఇన్ ఇండియా అమరావతి విగ్రహం అమరావతి పున:నిర్మాణానికి చిహ్నంగా ఉండబోతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో మే 2న జరగనున్న అమరావతి పున్ణనిర్మాణ ప్రారంభోత్సవ సభలో స్వయంగా మోదీ వీక్షించేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెంకటేశ్వరరావు తెలిపారు. సృజనాత్మకత, సాంస్కృతిక సమితి ఛైర్‌పన్సన్ పొడపాటి తేజస్వి, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మల్లికార్జునరావు సహకారంతో విగ్రహాన్ని ప్రదర్శనలో ఉంచబోతున్నట్లు తెలిపారు. మేక్ ఇన్ ఇండియా నినాదంతో పక్కనే సింహం, గౌతమ బుద్ధుడు, తెలుగుదేశం వ్యస్తపకులు ఎన్టీఆర్ విగ్రహాలతోపాటు అమరావతి పెడస్టల్ పై మోది పేరు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్లతో దేశ ప్రధాని దష్టిని ఆకర్షించేలా ఉంటుందని అన్నారు. అనేక ఇనుప పరికరాలతో రూపొందిన 20 అడుగుల వెడల్పుగల విగ్రహం రూపొందించడానికి 20 రోజులు సమయం పట్టిందని ప్రముఖ స్కల్ప్చర్ కళాకారుడు రవిచంద్ర తెలిపారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - తుళ్లూరు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వల్లభాపురం ప్రసాద్

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని జెవివి ప్రతినిధి వి. ప్రసాద్ ఉద్బోధించారు. మండలం లోని నెక్కల్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం సిహెచ్ ఆదినారాయణ ఆధ్వర్యంలో మంగళవారం బడిబాటలో భాగంగా ఎన్ రోల్ మెంట్ డ్రైవ్, వేసవి విజ్ఞాన వినోద శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు శాస్త్రీయ అంశాలపై అవగాహన కల్పించారు.గ్రామీణ ప్రాంతాలలో బాబాలు చేసేవన్నీ అద్భుతాలు కావని,కేవలం మ్యాజిక్ ట్రిక్ లేనని నిరూపిస్తూ ప్రసాద్ పలు ఇంద్రజాల అంశాలు ప్రదర్శించారు.రంగు కాగితాలతో(ఒరిగామి) వివిధ రకాల పక్షుల బొమ్మలను పువ్వుల బొమ్మలను జెండాలను, న్యూస్ పేపర్‌తో రకరకాల టోపీలను తయారు చేయడంపై విద్యార్థులకు శిక్షణ నిచ్చారు. కార్యక్రమంలో పాం॰శాల ఎస్ఎంసి ఛైర్మన్ అప్పారావు,ఉపాధ్యాయులు పి దేవకి, నాగ హుస్సేన్, చిలకమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్ల వినతి

ప్రజాశక్తి - తెనాలి : పురపాలక సంఘంలో కాంట్రాక్టర్లకు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలని కోరుతూ చైర్ పర్సన్ తాడిబోయిన రాధికకు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పురపాలక సంఘంలో 90 పిల్లలు పెండింగ్లో ఉన్నా యని చెప్పారు. దాదాపు 40 సి బిల్లులు పెండింగ్లో ఉన్నా యని, వాటికి కనీసం ఆడిట్ కూడా పూర్తి కాలేద న్నారు. వివిద మున్సిపాలిటీలలో ఆడిట్ పూర్తయిందని, తెనాలిలో మాత్రం ఆడిట్ దిశగా అడుగులు పడటం లేదని చెప్పారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు పూర్తి నిర్లక్ష్యం గా వ్యవహ రిస్తున్నారని ఆరోపించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు కూడా లేని దుస్థితి పురపాలక సంఘంలో నెల కొందని, ఫలితంగా బిల్లులు అప్లోడ్ కూడా చేసే గత్యంతరం లేదని తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఛైర్పర్సన్‌కు వినతి పత్రం సమర్పించారు. సమస్యలను 15 రోజులలోగా పరిష్క రించకుంటే మే 15 నుంచి పురపాలక సంఘంలో టెండర్ల లో పాల్గొనేది లేదని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రావి భగత్‌దత్, వీరశేఖర రావు సుబ్బారావు ఉన్నారు.

అమరావతి పరిరక్షణ కమిటీ ఛైర్మన్‌గా చిలకా విజయ్‌కుమార్ నియామకం

ప్రజాశక్తి - తుళ్లూరు



విజయ్ కుమార్

రాజధాని రైతులు రైతుకూలీల సమస్యలను అధ్యయనం చేస్తూ వారి సమస్యలను పార్టీ అధిష్టానానికి తెలియజేసేందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల అరుగురితో కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీకి రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం రాయపూడికి చెందిన విజయ్ కుమార్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించారు. విజయ్ కుమార్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఉన్నారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ అసైన్డ్ రైతులకు కౌలు, సమాన ప్యాకేజి సమస్యల పరిష్కారం కోసం, మూడు రాజధానుల ప్రతిపాదనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పని చేసిందని చెప్పారు. రాజధాని నిర్మాణానికి అదనపు భూములను తీసుకునే అంశంతో పాటు కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కమిటీ అధ్యయనం చేస్తుందని చెప్పారు.

టోల్ ఫ్రీ నెంబర్‌లపై అవగాహన

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ :

మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో సచివాల యంలోగుడ్ షెఫర్డ్ సేవా సంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బాలల పార్లమెంట్ నిర్మాణం, విధివిధానాలపై చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఇస్రాయెల్, అత్తోట పోతురాజు మాట్లాడుతూ బాలల పార్లమెంట్ నిర్మాణం ఏ విధంగా జరుగుతుంది, పిల్లలకు సమాజం పట్ల, పిల్లలు ఎదుర్కొనే సమస్యలు వాటికి ఉన్న పరిష్కార మార్గాలను గురించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉచిత హెల్ప్ లైన్ నంబర్స్ గురించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బాలల పార్లమెంటు ఏర్పాటు చేయటం వల్ల బాలలకు చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలు వస్తాయని తెలిపారు. నాగ మణి మాట్లాడుతూ ఈ బాలల పార్లమెంట్ లో పిల్లలందరికీ టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కల్పిస్తున్నామని తద్వారా వారికి సమస్య ఎదురైనప్పుడు ఈ వారు నెంబర్స్‌కు కాల్‌చేసి వారి సహాయం పొంద గలుగుతారని చెప్పారు. సచివాలయం ఇంచార్జ్ సెక్రెటరీ సెక్రెటరీ రమ్య అంగన్వాడి సూపర్వైజర్ గంగాభవాని పాల్గొన్నారు.

ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి: మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 75మంది మహిళలకు మంగళవారం టీడీపీ కార్యా ల యంలో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో మిషన్లు అందజేశారు. కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏ జయ సత్య, నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, పట్టణ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు సింహాద్రి బేబీ రాణి, పట్టణ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి వాసా పద్మ, మండల తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి, నియోజకవర్గ తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఎలమంచిలి పద్మజ, పట్టణ తెలుగు మహిళా కార్యదర్శి ఉడత లావణ్య పాల్గొన్నారు.



దీక్షల్లో కూర్చున్నన సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు

147 రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు రావలసిన బకాయిల కోసం చేస్తున్న రిలేదీక్షలు మంగళవారం నాటికి 147వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఏ విజయశ్రీ, డి సువర్ణకుమారి, ఎస్ కే ఇమాంబి, ఈ చారమ్మ కూర్చున్నారు. దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, కె ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము అడుగుతున్నది బిక్ష కాదని, తమ కష్టార్జితం మాత్రమేనని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఫ్యాక్టరీ యాజమాన్యం, ఎన్నారైలతో ప్రభుత్వం కార్మికులను కూర్చోబెట్టి చర్చలు జరిపి సమస్యను పరిష్కరించా లని కోరారు. కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, బి సూర్యప్రకాష్ రావు, డి మాణిక్యరావు, యేసు పదం, బి అంకయ్య, ఎస్ కె సుభాని, ఆర్ ఇస్రాయెల్, యెహోషువ, ఎం చరణ్, టి దుర్గా భవాని, టి నిశాంత్‌సాయి, చరిత్ర శ్రీ ఆద్య, శివకుమారి పాల్గొన్నారు.



రాజా రవివర్మకు నివాళి అర్పిస్తున్న విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది

చిత్రకారుడు రాజారవివర్మ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫైన్‌ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం భారతీయ ప్రఖ్యాత చిత్రకారుడు రాజా రవి వర్మ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా అధ్యాపకులు బి. జాన్‌రత్నబాబు మాట్లాడుతూ రవివర్మ యూరోపియన్ శైలిని, భారతీయ సంస్కృతి, ఇతిహాసాలలోని అంశాలతో కలిపి ఒక ప్రత్యేకమైన శైలిని సృష్టించారని. ఆయన చిత్రాలలో పాశ్చాత్య కళ వాస్తవికత, భారతీయ కళ భావోద్వేగాలు రెండూ కనిపిస్తాయని అన్నారు. కార్యక్రమంలో విభాగ సహ సమన్వయ కర్త పి. దేవకాంత్, అధ్యాపకులు బి.శేఖర్ బాబు, పి. శ్రీనివాస రావు విద్యార్థులు యుగంధర్, సంజయ్ పాల్గొన్నారు.

టిబికి చికిత్స కంటే నివారణ మేలు

ప్రజాశక్తి తెనాలి

క్షయ వ్యాధికి చికిత్స కంటే దాని నివారణపై దష్టి సారించడం అవసరమని తెనాలి జిజిహెచ్ టీవీ యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్ అన్నారు. టీబి యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక నందుల పేట అర్బన్ హెల్త్ సెంటర్లో టిబి ప్రివెన్షన్ థెరపీ అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ఊపిరితిత్తుల క్షయ వ్యాధికి మందులు వాడుతున్న కుటుంబ సభ్యులకు సై టీబి టెస్ట్ చేశామని ఎవరికైతే, సై టిబి టెస్ట్ చేసిన ప్రాంతంలో 5 ఎం ఎం కంటే ఎక్కువ వాపు వచ్చిన వారికి టీబి ప్రివెన్షన్ థెరపీ ఇస్తున్నామని చెప్పారు. టిబి హెల్త్ విజిటర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ అనుమానితులు ప్రతి ఒక్కరికి సై టీబి టెస్ట్ చేసి టెస్ట్ ఫలితం ద్వారా టీబి ప్రివెన్షన్ తెరపి ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది లక్ష్మి, దిలీప్, పావని నందుల పేట యు పి హెచ్ సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు .

రైతులకు బ్యాంకు పథకాలపై అవగాహన

ప్రజాశక్తి - పెదకాకాని

పెదకాకానిలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆర్సెటి ఆర్‌బిఐ ఆధ్వర్యంలో డిపా జిటర్ ఎడ్యుకేషన్ అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ రైతులందరూ బ్యాంక్ నిబంధనలు, సబ్సిడీ పథకాలు, ప్రభుత్వ స్కీముల గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైతులు అకౌంట్లను ఏ విధంగా నిర్వహించాలి ఇన్సూరెన్స్ స్కీములు ఎలా ఎంచుకోవాలి అనేదానిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విశ్రాంత బ్యాంకు మేనేజర్ ఆర్.ఎస్. శంకరరావు కౌన్సిలర్ వై.శ్రీనివాస్‌రావు ఆర్సెటి సెక్రెటరీ వై.సాంబశివరావు పాల్గొన్నారు.


నేడు అమరావతికి వైఎస్ షర్మిల

ప్రజాశక్తి - తుళ్లూరు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల బుధవారం రాజధాని అమరావతికి రానున్నారు. ప్రధాని నరేంద్రమోడీ రాజధాని నిర్మాణానికి 2015 అక్టోబర్ 22న ఉద్దండ రాయునిపాలెంలో శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసిన ప్రదేశానికి షర్మిల ఉదయం 10.30 గంటలకు వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ చెప్పారు. మే 2న రాజధాని నిర్మాణ పనుల పునః ప్రారంభానికి ప్రధాని మోడీ రానున్న నేపథ్యంలో షర్మిల రాక ప్రాధాన్యత సంతరించుకుంది. రాజధాని నిర్మాణానికి తొలిసారి శంకుస్థాపన చెందిన మోడీ గుప్పెడు మట్టి, చెంబుడు నీళ్లు ఇచ్చారని, ఇప్పుడేమి ఇస్తారో చెప్పాలని, ప్రవేక్య హోదా అంశంపై మాట్లాడాలని ప్రధానిని షర్మిల ప్రశ్నించనున్నట్లు కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. రాజధాని నిర్మాణానికి తొలి విడతలో తీసుకున్న భూముల్లో ఏపి సంస్థకు ఎన్ని ఎకరాలు కేటాయించా రు. ఇంకా ప్రభుత్వం దగ్గర మిగులు భూమి ఎంత ఉందన్న వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేయనున్నట్లు విజయ్ కుమార్ చెప్పారు.

ముందస్తు పన్నుపై నేటితో ముగియనున్న రాయితీ గడువు


ప్రజాశక్తి-గుంటూరు



5 శాతం రాయితీతో ముందస్తు పన్ను రూ.61.97 లక్షల పన్ను చెల్లించిన లలితా హాస్పిటల్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్నును ముందస్తుగా చెల్లించి పన్నుపై 5 శాతం, బకాయిలపై 50 శాతం వడ్డీ రాయితీ పొందేందుకు బుధవారం ఒక్కరోజే గడువు ఉందని, నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం లలిత హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ రాఘవ శర్మ ముందస్తు పన్ను రూ.61.97 లక్షలు చెల్లిస్తూ రెవెన్యూ అధికారి సాదిక్‌పాష, ఇన్స్పెక్టర్ కాశయ్యకు చెక్ అందించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పన్ను చెల్లింపుదారులు ఇప్పటి వరకూ రూ.48.33 కోట్లు ముందస్తు పన్నులు చెల్లించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించి, రాయితీ పొందాలని కోరారు.

ఇన్నర్ రింగురోడ్డు పూర్తి చేయటానికి చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

ఇన్నర్ రింగ్‌రోడ్ పెండింగ్ పనులను వేగంగా చేపట్టి అందుబాటులోకి తీసుకు రావడానికికృషి చేస్తున్నామని, ప్రజలు కూడా పనుల పురోగతికి సహకరించి ముందుకు వస్తున్నారని ప్రత్తిపాడు ఎమ్మెల్యే డాక్టర్ బి.రామాంజనేయులు అన్నారు. మంగళవారం ఇన్నర్ రింగ్‌రోడ్ 2, 3 ఫేజ్‌లకు అనుసంధాన ప్రాంతమైన స్వర్ణభారతి నగర్‌లోని నిర్వాసితులకు పరిహారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 12 కిలోమీటర్ల ఇన్నర్ రింగ్ రోడ్‌లో కేవలం 910 మీటర్లను విస్తరణ చేయకపోవడం వలన మిగిలిన రోడ్ ఏర్పాటు చేసినప్పటికీ ఉపయోగంలో లేకుండా ఉందన్నారు. ఇన్నర్ రింగ్‌రోడ్ పూర్తి అయితే పేరేచర్ల నుండి నగరంలోకి రాకుండా నేరుగా జాతీయ రహదారికి వెళ్ళడానికి వీలవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇన్నర్ రింగ్‌రోడ్ పనులను పూర్తి చేయడానికి పూనుకున్నామన్నారు. అందులో భాగంగా పెండింగ్‌లో ఉన్న ప్రాంతంలో ఖాళీ స్థలాలతో కలిపి 385 ఆస్తులు ప్రభావితం అవుతాయని, వాటిలో 340 బి.ఫారాలు, ఆక్రమణలు ఉన్నాయన్నారు. మానవతా దృక్పథంతో బి.ఫారాలు, ఆక్రమణదారులకు నిర్మాణ నష్ట పరిహారాన్ని తొలివిడతగా 128 మందికి రూ.1.17 కోట్లు ఇస్తున్నామన్నారు. మిగిలిన వారికి కూడా ఇంజినీరింగ్ అధికారులు నష్ట పరిహార అంచనాలు పూర్తి చేశాక ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బి.స్మితపద్మజ, ఎన్.బాలాజీ, ఏసిపి రెహ్మాన్, టిపిఎస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉర్దూ డిఐ, ఉపాధ్యాయులు

ఉర్దూ భాషను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఉర్దూ భాషతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, గుంటూరు ఉర్దూ డి.ఐ ఎం.డి. ఖాసిం అన్నారు. ఉర్దూ భాష అభివద్ధిలో భాగంగా ఉర్దూ అకాడమీ గుంటూరు వారు విడుదల చేసిన పోస్టర్లను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఖాసిం మాట్లాడుతూ ఉర్దూ భాషతో ఉజ్వల భవిష్యత్తు ఉందని, ఉర్దూ భాష ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. ఉర్దూ భాషతో భారతదేశానికి విడదీయరాని అనుబంధం ఉందని, ఉర్దూ భారతీయుల భాష అని అన్నారు. ఉర్దూ మాధ్యమంలో చదివిన వారు కూడా అత్యున్నత పదవులు పొందవచ్చని మహారాష్ట్రకు చెందిన అదిబా ఆనం నిరూపించారని అన్నారు. ప్రాథమిక, ఉన్నత విద్యను ఉర్దూ మాధ్యమంలో చదివిన ఆమె ఐఏఎస్ ఆఫీసర్‌గా భారతదేశంలో 142 వ ర్యాంకు సాధించటం దేశానికే గర్వకారణమని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉర్దూ మాధ్యమంలో చదివించడానికి ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ కార్యాలయ సిబ్బంది షేక్ అక్బర్, ఫక్రుద్దీన్ అలీ, నయీమ్, రఫీ, అబ్దుల్లా ఖాన్, మెహబూదున్నీసా, మల్లికా సుల్తానా మరియు నాగూర్ భాష తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని సభకు బాధ్యతగా విధులు నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు



వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం సమీపంలో మే 2న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడి అమరావతి రాజధాని నిర్మాణ పనులను పునః ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొంటున్నందున విధులు కేటాయించిన అధికారులందరు బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ ఆదేశించారు. మంగళవారం కలక్టరేట్‌లో ప్రధాని పర్యటనకు సంబంధించి విధులు కేటాయించిన అధికారులతో కలెక్టర్ నాగలక్ష్మీ జేసీ భార్గవ్‌తేజ, డిఆర్ఓ ఖాజావలితో కలసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానితోపాటు, ముఖ్య మంత్రి, ఇతర ప్రముఖులు ప్రముఖులు హాజరవుతున్నందున హెలిప్యాడ్‌వద్ద, ప్రధాని ప్రయాణించే మార్గాల్లో, వేదికవద్ద, గ్యాలరీలలో విధులు కేటాయించిన అధికారులు నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. హెలీప్యాడ్, రోడ్‌షో ప్రాంతాల్లో పటిష్టంగా బారికేట్స్ ఏర్పాటు చేయాలని, యంవీఐపీలు ప్రయాణించే మార్గాల్లో విద్యుత్ వైర్లు లేకుండా విద్యుచ్ఛక్తి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరు అవుతున్న నేపథ్యంలో గ్యాలరీలకు ఇన్‌చార్జిలుగా నియమించిన అధికారులు మంచినీటి సరఫరా, వైద్య సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది అందుబాటులో ఉంచుకునేలా ముందస్తుగానే ప్రణాళికలు సిద్దం చేసుకోవాలన్నారు. సభకు బస్సుల్లో తరలివస్తున్న ప్రజలకు మధ్యాహ్న సమయంలో నిర్దేశిత ట్రాన్సిస్ట్ పాయింట్ వద్ద భోజన ప్యాకెట్లు, సాయంత్రం సభ ముగిసిన తరువాత పార్కింగ్ ప్రాంతాల్లో భోజన ప్యాకెట్లు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో విధులు కేటాయించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

2న ప్రధాని సభకు ప్రజలు తరలి రావాలి

రాష్ట్ర ఆర్అండ్‌బి మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జనార్ధన్‌రెడ్డి

రాజధాని పున:నిర్మాణ పనుల ప్రారంభించటానికి మే 2న రాజధానికి వస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయాలని, జిల్లా నుండి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి తెలిపారు. ప్రధాని సభకు జిల్లా నుండి హాజరయ్యే ప్రజలకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై మంగళవారం గుంటూరు నగరపాలకసంస్థ కౌన్సిల్ హాలులో మంత్రి జనార్ధనరెడ్డి నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, గళ్లా మాధవి, బి. రామాంజనేయులు, తెనాలి శ్రావణ్ కుమార్, అమర్నథ్ రెడ్డి, ఏలూరు సాంబశివరావు, రాష్ట్ర ఏపీఎంఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, వివిధ శాఖల అధికారులు, కూటమి పార్టీల నాయకులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రధాని సభకు గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం నుండి 2.25 లక్షల మంది లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందు కోసం వార్డుల వారీగా ఇన్‌చార్జిలను ఏర్పాటు చేశామని చెప్పారు. హాజరయ్యే వారందరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బస్‌లు, త్రాగునీరు, భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాజధాని కోసం ఇక్కడి ప్రజల త్యాగాలు వృధాకాకూడదనే భావనతో తిరిగి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారన్నారు. అందుకోసమే రాజధాని పున:నిర్మాణానికి ప్రభుత్వం పూనుకుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయరు సజీలా, అదనపు కమిషనర్ ఓబులేసు, అడిషనల్ ఎస్పీ రమణ మూర్తి, డీటీసీ సీతారామిరెడ్డి, ఆర్టీసీ ఆర్ ఎం కష్ణకాంత్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రధాని సభకు తరలిరండి : మంత్రి నిమ్మల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



రాజధానిలో వచ్చేనెల 2న జరగనున్న ప్రధాని మోడీ సభకు ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి భారీగా జనసమీకరణ చేయాలని జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. మంగళవారం సాయంత్రం స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో ప్రత్తిపాడు నియోజకర్గం టిడిపి కూటమి నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అమరావతి నిర్మాణం ప్రజలకు చిరకాలం గుర్తుండిపోయే విధంగా జరుగుతుందని ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. ప్రధాని సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. చిత్తూరు జిల్లా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, జనసేన నాయకులు నాగేశ్వరరావు, టిడిపి నాయకులు బీమినేని వందనాదేవి తదితరులు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న కమిషనర్

అన్న క్యాంటిన్ల ద్వారా నాణ్యమైన ఆహారం

ప్రజాశక్తి-గుంటూరు

అన్నక్యాంటీన్లలో అందించే ఆహారం నాణ్యంగా, రుచిగా ఉందని ఆహారం తీసుకునే పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారని నగర కమి షనర్ పులి శ్రీనివాసులు అన్నారు. మంగ ళవారం అమరావతి రోడ్‌లోని అన్న క్యాంటీన్‌ని కమిషనర్ పరిశీలించి ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. రోజువారీ మెనూపై ప్రజల అభిప్రాయాల మేరకు కొన్ని మార్పులు కూడా చేయడం జరిగిందన్నారు. క్యాంటీన్‌కు వచ్చే ప్రజలు తమ అభిప్రాయాలను క్యాంటీన్‌లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియచేయవచ్చని పేర్కొన్నారు. ప్రతి రోజు వచ్చే ప్రజలకు అనుగుణంగా ఇండెంట్ పెంచడం, మౌలిక వసతులు కల్పించడం ఎప్పటికప్పుడు చేయాలని జిఎంసి నోడల్ అధికారులు, అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు.

ఉగ్రదాడికి నిరసనగా టిజెపిఎస్ శాంతి ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు

పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా మంగళవారం స్థానిక టిజెపిఎస్ కాలేజిలో ఆధ్వర్యంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండంట్ కె.వి.బ్రహ్మం మాట్లాడుతూ పర్యాటక ప్రాంతంలో ఆనందంగా గడుపుతున్న అమాయక ప్రజలను అమానుషంగా కాల్చి చంపిన కరడు కట్టిన ఉగ్రవాదులకు కఠినంగా శిక్ష పడాలని అన్నారు. అనేక మతాలు, కులాలు, భాషలు, జాతులు, ఆచారాలు, సంస్కృతులు ఉన్నటువంటి లౌకిక దేశం మన భారతదేశమని, అన్నదమ్ములుగా జీవిస్తున్న ప్రజల్ని విడదీయలేరని అన్నారు. అనంతరం కళాశాల నుండి స్వామి థియేటర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. మృతులకు శాంతి కలగాలని మౌనం పాటించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.హెచ్.కామేశ్వరశాస్త్రి, పీజీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి, వైస్ ప్రిన్సిపల్ భానుమురళీధర్, గుంటూరు జిల్లా ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారి డాక్టర్ జె.వి.సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు